ఈనాడు
హనుమకొండ
సోమవారం డిసెంబరు 23, 2024


# రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీల్లో ప్రతిభ



విద్యార్థులతో పాఠశాల ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి

**పెద్ద పెండ్యాల (ధర్మసాగర్), న్యూస్‌టుడే:** జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెకుముకి ప్రతిభ పరీక్షలో పెద్దపెండ్యాలలోని దిల్లీ పబ్లిక్ స్కూల్(డీపీఎస్) విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని పాఠశాల ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి ఆదివారం తెలిపారు. మూడు దశల్లో జరిగిన ఈ పోటీల్లో వెంకట దుకల్, క్షితీష్ ఝూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు.





# చెకుముఖి పోటీలలో ప్రథమస్థానం



విద్యార్థులను అభినందిస్తున్న డీపీఎస్ చైర్మన్ రవికిరణ్‌రెడ్డి

ధర్మసాగర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): చెకుముఖి పోటీలలో మండలం లోని పెద్దపెండ్యాల ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నట్టు పాఠశాల చైర్మణ్ రవికిరణ్‌రెడ్డి ఆదివారం తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 16 వరకు ఆది లాబాద్ జిల్లాలో మూడు దశల్లో మూడు రోజులు నిర్వహించిన పోటీలలో ఎనిమిదో తరగతికి చెందిన వెంకట దుకుల్, తొమ్మిదో తరగతికి చెందిన సూర్య హవీష్, పదో తరగతికి చెందిన క్షితీష్ ఝూలు ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానాన్ని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా విద్యార్థులను పాఠశాలలో చైర్మన్, ఉపాధ్యాయులు సన్మానించారు.